క్లుప్తంగా

వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రతిష్ఠా మహోత్సవాలు



కారెంపూడి: మిరియాల గ్రామంలో రూ.45 లక్షలతో నిర్మించిన మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కొత్త ఆలయ ప్రతిష్ఠా మహోత్సవాలు శుక్రవారం వైభవంగా జరిగాయి. ప్రభుత్వ విప్, జిల్లా అభివృద్ధి మండలి చైర్మన్, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు చేశారు. మహాన్నదాన కార్యక్రమాన్ని పీఆర్కే ప్రారంభించారు. ఆలయ నిర్మాణానికి కృషి చేసిన ధర్మకర్తలు నాగెండ్ల గురువులు, జక్కంపూడి వెంకటశివప్రసాద్‌ను సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ మేకల శారదాశ్రీనివాసరెడ్డి, గ్రామ సర్పంచ్ ఏడుకొండలు, ఉప సర్పంచ్ దారెడ్డి ప్రభాకరరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు కొమ్మిరెడ్డి నల్లగురవారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు కొమ్మిరెడ్డి ఎర్రగురవారెడ్డి, గ్రామ పెదకాపులు పెద్దలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

108లో ప్రసవం

కారంపూడి: ఒక తల్లి 108లో బిడ్డకు జన్మనిచ్చిన ఘటన బొల్లాపల్లి మండలం మేళ్లవాగు శివారులో శుక్రవారం జరిగింది. వెంకటరెడ్డిపురం తండాకు చెందిన శిరీషాబాయి పురిటి నొప్పులతో బాధపడుతుంటే ఆమెను కారంపూడి 108 అంబులెన్స్‌లో నర్సరావుపేట ఏరియా ఆస్పత్రికి తరలిస్తుండగా మేళ్లవాగు వద్ద నొప్పులు ఎక్కువ కావడంతో వాహనం రోడ్డు పక్కన నిలిపి ఈఎంటీ బత్తుల సురేష్, పైలెట్ రమావతు నరేష్‌నాయక్ సహకారంతో కాన్పు చేయించారు. మగ బిడ్డ పుట్టాడు. తల్లీ బిడ్డ క్షేమంగానే ఉన్నారని, నెలలు నిండకుండా పుట్టిన బిడ్డ కావడంతో మెరుగైన వైద్యం అవసరమని గుంటూరు జీజీహెచ్‌కు తరలించామని ఈఎంటీ సురేష్ తెలిపారు.

నేడు ఉచిత మెగా వైద్యశిబిరం

గురజాల : తానా ఫౌండేషన్(ఉత్తర అమెరికా తెలుగు సంఘం) బసవ తారకం ఇండో–అమెరికన్ ఆస్పత్రి సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ఉచిత మెగా మెడికల్, క్యాన్సర్ నిర్ధారణ శిబిరం నిర్వహించనున్నట్టు ప్రముఖ వైద్యులు, చల్లగుండ్ల చారిటబుల్ ట్రస్టు నిర్వాహకుడు చల్లగుండ్ల శ్రీనివాస్ చెప్పారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్థానిక చల్లగుండ్ల గార్డెన్‌లో శనివారం ఉదయం 9 గంటల నుంచి వైద్య పరీక్షలు నిర్వహిస్తామని హృద్రోగ, మెదడు, నరాల బలహీనత, గైనకాలజీ, ప్రసూతి, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, ఆర్థోపెడిక్ వంటి సేవలు అందిస్తామని వివరించారు.

శ్రామిక మహిళా పోరాట దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

గురజాల : స్థానిక ప్రగతిశీల మహిళా సంఘం కార్యాలయంలో శుక్రవారం అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించారు. పీవోడబ్ల్యూ నాయకురాలు జాన్‌బీ మాట్లాడుతూ మార్చి 1 నుంచి 8 వరకు ర్యాలీలు, ధర్నాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వెంకాయమ్మ, ధనలక్ష్మి, నాగలక్ష్మి, కోటేశ్వరమ్మ పాల్గొన్నారు.

కల్యాణ కానుక



దాచేపల్లి : భట్రుపాలెం గ్రామంలో భూక్య నరసింహనాయక్, పార్వతమ్మ కుమార్తె అఖిలబాయికి చింతలపూడి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కల్యాణ కానుక కిట్‌ను శుక్రవారం అందజేశారు. కిట్‌ను ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ చింతలపూడి అశోక్‌బాబు, డాక్టర్ చింతలపూడి రమ్యహారిక చేతుల మీదుగా అందించి ఆశీర్వదించారు. ఎవరి సంప్రదాయాల ప్రకారం వారికి కల్యాణ కానుక అందజేస్తామని, పార్టీలు, కులాలకు అతీతంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు డాక్టర్ అశోక్‌బాబు చెప్పారు.

జన సంక్షేమమే సీఎం జగన్ ధ్యేయం

- ప్రతి కుటుంబానికీ ఆర్థిక భరోసా
- గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పీఆర్కే



జమ్మలమడకలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న పీఆర్కే

మాచర్ల రూరల్: రాష్ట్ర ప్రజల సంక్షేమమే ధ్యేయంగా నవరత్న పథకాలందిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముందుకు సాగుతున్నారని వైఎస్సార్ సీపీ పల్నాడు జిల్లా అధ్యక్షులు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి చెప్పారు. శుక్రవారం రాత్రి మండలంలోని అమ్మాని జమ్మలమడక గ్రామంలో 4వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీఆర్కేకు స్థానికులు ఘన స్వాగతం పలికారు. యువకులు బాణసంచా కాల్చారు. బ్యాండు మేళాలు వాయిస్తూ ఎమ్మెల్యేకు బ్రహ్మరథం పట్టారు. అనంతరం పీఆర్కే ఇంటింటికీ వెళ్లి మూడున్నరేళ్లలో ప్రతి గడపా పొందిన లబ్ధి గురించి వివరించారు. కొందరు అర్హత ఉండి పథకాలు రాలేదని విన్నవించడంతో అందేలా చూడాలని ఆయన సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ముందుకు సాగుతున్న ప్రభుత్వానికి ప్రజలంతా అండగా ఉండాలని కోరారు. ప్రతిపక్షాల కుట్రలను తిప్పికొట్టాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బూడిద శ్రీనివాసరావు, జెడ్పీటీసీ పెదమల్లు స్వామి, వైస్ ఎంపీపీ పోతురెడ్డి సుజాత కోటిరెడ్డి, మాచర్ల మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, సర్పంచ్ ముక్కా చౌడయ్య, వడితె అంజమ్మ, సొసైటీ చైర్మన్ గుత్తికొండ సత్యనారాయణరెడ్డి, ఎంపీటీసీ పరిమళ ఏసోబు, యార్డు డైరెక్టర్ పరిమళ్ళ లక్ష్మయ్య, నాయకులు తిప్పారెడ్డి గోపాల్‌రెడ్డి, గొబ్బూరి ఆదెయ్య, ముక్కా గురవయ్య, మాజీ ఎంపీపీ పేర్ల మల్లయ్య, కూరబోయిన పెద అప్పయ్య, డ్రైవర్ అంజి, పచ్చిపాల కొండ, కె బసవ నాగేశ్వరరావు, జల్లెల కోటేశ్వరరావు, కూరబోయిన స్టార్ శ్రీను, వడితె బాబునాయక్, మున్నా రామకృష్ణ, దుర్గెంపూడి సీతారామిరెడ్డి, బ్రహ్మారెడ్డి, శ్రీనివాసరెడ్డి, వీర్ల శ్రీనివాస్, గంగనబోయిన లక్ష్మయ్య, మల్లెల శ్రీనివాసరావు, కౌన్సిలర్లు రామిశెట్టి వెంకటేశ్వర్లు, రామిశెట్టి ప్రసన్నాంజనేయులు, ఈడెబోయిన గురవయ్య, పరిమళ మల్లయ్య, లక్ష్మయ్య, జి వెంకట్రామయ్య, తిప్పారెడ్డి పోలిరెడ్డి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ఓరుగంటి జయప్రకాష్‌రెడ్డి, జూకూరి వెంకట్రామయ్య పాల్గొన్నారు.

జనం మెచ్చేలా జగన్ పాలన

ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి



దాచేపల్లిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

దాచేపల్లి : నవరత్న పథకాల ద్వారా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేశ చరిత్రలోనే ఎప్పుడూలేని విధంగా జనరంజక పాలన అందిస్తున్నారని పిడుగురాళ్ల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి చెప్పారు. నగర పంచాయతీ పరిధిలోని 9వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శుక్రవారం ఎమ్మెల్యే కాసు నిర్వహించారు. వార్డు పరిధిలోని ప్రతి గడపకూ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. మహిళలు హారతిపట్టి ఎమ్మెల్యే కాసును దీవించారు. ప్రజలకు ప్రయోజనకరంగా ఉండేలా పథకాలు రూపొందించారని, అమలులో పారదర్శకత పాటిస్తున్నారని ప్రశంసించారు. పథకాల అమలులో ఎక్కడా అవినీతి, అక్రమాలు లేకుండా అందించటం వల్ల ప్రజలంతా సంతోషంగా ఉన్నారని ఎమ్మెల్యే చెప్పారు. దిగ్విజయంగా అమలవుతున్న పథకాలను చూసి ప్రతిపక్షాల కన్నుకుడుతోందని, అందుకే ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నాయని ఎమ్మెల్యే విమర్శించారు. ప్రజల బలం ఉన్నంత వరకు సీఎం జగన్‌ను ఎవరూ ఏమీ చేయలేరని ఎమ్మెల్యే కాసు స్పష్టం చేశారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ కొప్పుల సాంబయ్య, వార్డు కౌన్సిలర్లు శ్రీరాం పొలు, ఎంపీపీ కటకం జయశ్రీ, జెడ్పీటీసీ మూలగొండ్ల ప్రకాష్‌రెడ్డి, వైస్ చైర్మన్లు షేక్ ఖాదర్‌భాషా, కొమెరబత్తిన విజయ్‌కుమార్, వైస్ ఎంపీపీలు కందుల జాను, తండా అబ్దుల్‌సత్తార్, యార్డు మాజీ చైర్మన్ మునగా నిమ్మయ్య, మాజీ సర్పంచ్‌లు బుర్రి విజయ్‌కుమార్ రెడ్డి, మందపాటి రమేష్‌రెడ్డి, వార్డు ఇన్‌చార్జి కుందురు తిరుపతిరెడ్డి, సచివాలయం కన్వీనర్ అంబటి ఆంజనేయులు, యార్డు డైరెక్టర్లు యర్రంశెట్టి సైదారావు, బుగ్గల జానీ, కౌన్సిలర్లు చాట్ల క్రాంతికుమార్, మందపాటి వీరారెడ్డి, నాయకులు కొప్పుల రవికుమార్, గాదె రామకృష్ణారెడ్డి, దాచేపల్లి సైదారావు, చిమల ర మణ, కొప్పుల రామకృష్ణ, కల్లూరి లింగయ్య యాదవ్, రాయల శ్రీధర్, కొమ్ము బుజ్జి, మునగా శ్రీనివాసరావు, గొపిశెట్టి శ్రీనివాసరావు, అంబటి శ్రీనివాసరావు, షేక్ డాడీ, జగ్గా శివయ్య, జంగాల కాశయ్య, పేతురు తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ కిందపడి డ్రైవర్ మృతి



దాచేపల్లి : ట్రాక్టర్ కింద పడి డ్రైవర్ మృతి చెందిన ఘటన నగర పంచాయతీ పరిధిలోని ఇరికేపల్లి రోడ్డులో శుక్రవారం జరిగింది. నారాయణపురానికి చెందిన ఉప్పు కొండ కుమారుడు శ్రీకాంత్(21) మృతిచెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీకాంత్ ట్రాక్టర్ నడుపుకుంటూ ఇరికేపల్లి రోడ్డులో వెళ్తున్నాడు. ట్రాక్టర్ అదుపుతప్పటంతో శ్రీకాంత్ స్టీరింగ్ వదిలి కిందపడ్డాడు. ట్రాక్టర్ ట్రక్కు టైర్ శ్రీకాంత్ తలపై నుంచి వెళ్లటంతో అక్కడికక్కడే మృతిచెందాడు. ఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కేంద్ర బడ్జెట్‌పై నిరసన

పిడుగురాళ్ల: కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి మొండి చెయ్యి చూపిన నేపథ్యంలో పిడుగురాళ్ల పోలీస్ స్టేషన్ ఏరియాలో అంబేడ్కర్ బొమ్మ వద్ద సీపీఎం నేతలు శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. ఆ పార్టీ మండల కార్యదర్శి తెలకపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ధ్వజమెత్తారు.

పరిసరాల పరిశుభ్రతతోనే దోమల నివారణ

పాలువాయిగేటు(రెంటచింతల): పరిసరాల పరిశుభ్రతతోనే దోమల నివారణ సాధ్యమని మలేరియా సబ్ యూనిట్ అధికారి డి.లక్ష్మయ్య చెప్పారు. ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పాలువాయిగేటు గ్రామంలో మలేరియా హెల్త్ అసిస్టెంట్లు, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పర్యటించారు. ప్రజలకు విష జ్వరాలపై అవగాహన కల్పించారు. పరిసరాల పరిశుభ్రత గురించి వివరించారు. నీటి తొట్టెలలో దోమల నివారణ మందును కలిపారు. కార్యక్రమంలో రూరల్ మలేరియా సూపర్‌వైజర్ షేక్ నాగూర్‌బాష, హెల్త్ అసిస్టెంట్ టి.శివ, ఏఎన్ఎం షేక్ నూర్జహాన్, ఆరోగ్య కార్యకర్త రమాదేవి, ఆశా వర్కర్ వర్ష కుమారి తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నీ విజేత ఎస్ఎస్ జట్టు



విజేత ఎస్ఎస్ జట్టుకు ట్రోఫీని అందజేస్తున్న కలెక్టర్ లోతేటి శివశంకర్

పిడుగురాళ్ల: పట్టణంలోని స్కాలర్ డిగ్రీ కళాశాలలో భారత వనిత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి కార్క్ బాల్ క్రికెట్ పోటీలు ముగిశాయి. శుక్రవారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో ఎస్ఎస్, క్రేజీ బాయ్స్ జట్లు తలపడ్డాయి. ఎస్ఎస్ జట్టు గెలుపొందింది. అనంతరం జరిగిన బహుమతుల ప్రదానోత్సవానికి కలెక్టర్ లోతేటి శివశంకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మొదటి బహుమతిగా బ్రిందా హాస్పిటల్ డాక్టర్ భవనం హనుమ శ్రీనివాస్‌రెడ్డి ఇచ్చిన రూ.50 వేలు, ట్రోఫీని కలెక్టర్ చేతుల మీదుగా ఎస్ఎస్ జట్టు అందుకుంది. రెండో బహుమతిగా ఉన్నం హాస్పిటల్ ఉన్నం నాగమల్లికార్జునరావు అందించిన రూ.30 వేలు, ట్రోఫీని కలెక్టర్ చేతులమీదుగా క్రేజీబాయ్స్ జట్టు అందుకుంది. మూడో బహుమతిగా ప్రముఖ లాయర్ మురహరి ప్రసన్నకుమార్ అందజేసిన రూ.20వేలు, ట్రోఫీని కలెక్టర్ చేతుల మీదుగా గణేష్ సీసీ జానపాడు జట్టు అందుకుంది. కార్యక్రమంలో ఏపీజేఎఫ్ అధ్యక్షులు చెవ్వుల కృష్ణాంజనేయులు, ఆంధ్రప్రదేశ్ అండర్–14 జట్టు మేనేజర్ సీహెచ్‌వీ నాగరాజు, లాయర్ ప్రసన్నకుమార్, స్కాలర్ డిగ్రీ కాలేజీ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ ముడేల వెంకటేశ్వరరెడ్డి, పవన్‌రెడ్డి, ఇల్లూరి వెంకయ్య, తహసీల్దార్ చక్రవర్తి, కమిషనర్ వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు వనిత శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, మురళీ, మల్లికార్జున, నాయక్, నిరంజన్ రవి, రత్నం, బాబు, ప్రసన్న, నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.


నాగార్జునకొండలో మార్కాపురం డీఎఫ్ఓ పరిశీలన



అడవి పందులు ధ్వంసం చేసిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న డీఎఫ్ఓ విఘ్నేష్ అపావు

విజయపురిసౌత్: ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జునకొండలో ఇటీవల అడవి పందుల సంచారం ఎక్కువ కావడంతో అటవీశాఖ మార్కాపురం డీఎఫ్ఓ విఘ్నేష్ అపావు శుక్రవారం కొండను సందర్శించారు. అడవి పందులు ధ్వంసం చేసిన మ్యూజియం, మాన్యుమెంట్స్, గార్డెన్ ప్రాంతాలను పరిశీలించారు. కొండలో సర్వే నిర్వహించి అడవి పందులను బంధించేందుకు చర్యలు చేపడతామని పేర్కొన్నారు. ఆయన వెంట పురావస్తుశాఖ సీఏ యు.వెంకటయ్య, ఫారెస్ట్ రేంజర్ శ్రీనివాసులు, డెప్యూటీ రేంజ్ ఆఫీసర్ కుసుమకుమారి ఎఫ్‌బీవో అనిల్, ఏబీవో ప్రవీణ్, సిబ్బంది ఉన్నారు.

అథ్లెటిక్స్‌లో అధ్యాపకుడి ప్రతిభ



వెంకటరెడ్డిని అభినందిస్తున్న దృశ్యం

దాచేపల్లి : నారాయణపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంగ్లిష్ అధ్యాపకుడిగా విధులు నిర్వహిస్తున్న ఈదా వెంకటరెడ్డిని సిబ్బంది శుక్రవారం అభినందించారు. ఇటీవల కోల్‌కతాలో జరిగిన నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో వెంకటరెడ్డి పాల్గొన్నారు. 55–60 ఏళ్ల విభాగంలో జరిగిన 400 మీటర్ల హర్డిల్స్ పోటీలో వెంకటరెడ్డి విజేతగా నిలిచి గోల్డ్‌మెడల్ సాధించారు. 100 మీటర్ల హర్డిల్స్‌లో 4వ స్థానం, 1.3 ఎత్తులోని హై జంప్‌లో 6వ స్థానంలో నిలిచారు. గోల్డ్‌మెడల్ సాధించిన వెంకటరెడ్డిని ప్రిన్సిపాల్ టి.జె.చంద్రశేఖర్, అధ్యాపకులు బి.వెంకటేశ్వర్లు, యూ.రవి, ఎస్.రవికుమార్, ఎం.నరసింహరావు, తిరుపాల్, సాంబశివరావు తదితరులు అభినందించారు.

బీఎస్ఎన్ఎల్ సేవలను వినియోగించుకోవాలి



నెట్‌వర్క్‌ను ప్రారంభిస్తున్న బీఎస్ఎన్ఎల్ డీఈ పిడుగురాళ్ళ హనుమంత్‌నాయక్

సత్రశాల(రెంటచింతల): సత్రశాల పరిసర ప్రాంతాల్లోని బీఎస్ఎన్ఎల్ వినియోగదారులు కొత్తగా కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని బీఎస్ఎన్ఎల్ డీఈ పిడుగురాళ్ళ హనుమంత్‌నాయక్ కోరారు. గురువారం స్థానిక ఏపీ జెన్‌కో నాగార్జున సాగర్ టెయిల్‌పాండ్ విద్యుత్ ప్రాజెక్టు ఆవరణలో ఏర్పాటు చేసిన బీఎస్ఎన్ఎల్ ఓఎల్‌టీ నెట్‌వర్క్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఈ నెట్‌వర్క్ ద్వారా వినియోగదారులకు రూ.399లకే ఇంటింటికీ వైఫై కనెక్షన్ ఇవ్వడంతో హైస్పీడ్ ఇంటర్‌నెట్, ల్యాండ్‌లైన్ సౌకర్యం కల్పిస్తున్నట్టు వివరించారు. బీఎస్ఎన్ఎల్ అతి తక్కువ చార్జీలతో ప్లాన్లను అమలు చేస్తోందన్నారు. ఉల్కా కేబుల్ ఆపరేటర్స్‌తో ఒప్పందం చేసుకుని టీవీ చానల్స్‌నూ అందిస్తున్నట్టు వివరించారు. కార్యక్రమంలో ఏపీ జెన్‌కో డీఈ వి.నాగరాజు, ఏడీఈ బి.గిరిబాబు, టీఫ్ ఏజెన్సీ జి.మహేష్, జేటీ ఓలు కృష్ణారెడ్డి, సీహెచ్ రాజేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

'ఈనాడు' దుష్ప్రచారం మానుకోవాలి



ఈనాడు పత్రిక ప్రతులను దహనం చేస్తున్న మైనార్టీ నేతలు

మాచర్ల: సంక్షేమ సర్కారుపై ఎల్లో మీడియా విష ప్రచారం చేస్తోందని, దీనిని అందరూ ఖండించాలని వైఎస్సార్ సీపీ మైనార్టీ నాయకులు పేర్కొన్నారు. ఈనాడు పత్రిక కట్టుకథలను నిరసిస్తూ పట్టణంలోని రామాటాకీస్ ప్రాంతంలో ఆ పత్రిక ప్రతులను దహనం చేశారు. ఆ పత్రిక అధినేత రామోజీరావుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర బ్యూటీఫికేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ ఉప్పలపాటి జానీ, కౌన్సిలర్లు షేక్ మస్తాన్, షేక్ కరిముల్లా, సుభాని, దస్తగిరి, మైనార్టీ నాయకులు అంగార బాషా, కణితి మస్తాన్‌వలి, షేక్ నాగూర్, వ్యవసాయ మార్కెట్ యార్డు డైరెక్టర్ ట్రాక్టర్ కరిముల్లా, షేక్ మీరా, సర్దార్, పఠాన్ గౌస్‌బాషా, పఠాన్ బద్రు, మాజీ మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ జలీల్, షేక్ షంషీర్, వాచి సుభాని, షేక్ దరియా పాల్గొన్నారు.

దాచేపల్లి–కారంపూడి రోడ్డుకు మరమ్మతులు



దాచేపల్లి : దాచేపల్లి–కారంపూడి రోడ్డుకు మరమ్మతులు చేపట్టారు. ఆర్అండ్‌బీ అధికారుల పర్యవేక్షణలో ఈ రోడ్డులో ఏర్పడిన గుంతలను తారుతో పూడ్చి వేస్తున్నారు. కొన్ని చోట్ల రోడ్డు పూర్తిగా పాడైపోవటంతో నిర్మాణం చేపట్టారు. ఇటీవల కేసానుపల్లి, తక్కెళ్లపాడు గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి దృష్టికి రోడ్డు సమస్యను గ్రామస్తులు తీసుకువచ్చారు. యుద్ధప్రతిపాదికన రోడ్లుకు మరమ్మతులు చేయిస్తామని గ్రామస్తులకు ఎమ్మెల్యే కాసు హామీఇచ్చారు. దీంతో రోడ్డుకు మరమ్మతులు చేయాలని ఆర్అండ్‌బీ అధికారులకు సూచించారు. ఆర్అండ్‌బీ అధికారులు చొరవ తీసుకుని మరమ్మతులు చేయించారు. కాంట్రాక్టర్లు కిష్టిపాటి అంకిరెడ్డి, బొడ్డు నాగేశ్వరరావు రోడ్డుకు మరమ్మతు పనులు చేయిస్తున్నారు.